నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023 | SIDDIPET

- ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తాం
- హుస్నాబాద్, జనగామ, మానకొండూరులోనూ బీఆర్ఎస్‌దే గెలుపు




'నమస్తే తెలంగాణ ప్రతినిధి'తో మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# బీఆర్ఎస్‌దే విజయ దుందుభి

- సంక్షేమం, అభివృద్ధే మా విజయానికి సోపానాలు
- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ 50ఏండ్లు వెనక్కి
- రాత్రిపూట కరెంట్, పాముకాటు, కరెంట్ షాక్‌లే..
- 3 గంటల కాంగ్రెస్ కావాలా..? 24గంటల బీఆర్ఎస్ కావాలా..?
- నాణ్యమైన 24గంటల కరెంట్ కావాలంటే కారుకు ఓటు వేయాలి
- కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే పత్తాలేని ఐదు గ్యారంటీలు
- కాంగ్రెస్, బీజేపీ వాళ్లు మోటర్లకు మీటర్లు పెడతామంటున్నారు.
- గొంతులో ప్రాణం ఉండగా మోటర్లకు మీటర్లు పెట్టనంటున్న సీఎం కేసీఆర్

12

'అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ దుందుభి ఖాయం. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ పార్టీ విజయం సాధిస్తుంది. హుస్నాబాద్, జనగామ, మానకొండూరు నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ విజయం పక్కా. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్నాయి. నాడు తాగునీటి కష్టాలు ఉండే.. ఇవాళ ఆ బాధలు తీర్చుకున్నాం. సాగునీటి కష్టాలు తీరాయి.. రైతులు సంబురంగా రెండు పంటలు పండించుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లకు ఉపాధి కల్పించే విధంగా ప్రగతి సాధించాం. కాంగ్రెస్ అంటే మోసం, నమ్మక ద్రోహం... సీఎం కేసీఆర్ అంటే నమ్మకం' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ 50 ఏండ్లు వెనక్కి వెళ్లడం ఖాయమన్నారు. మూడు గంటల కాంగ్రెస్ కావాలా.? 24 గంటలు సరఫరా చేసే బీఆర్ఎస్ కావాలా ప్రజలు ఆలోచన చేయాలన్నారు. సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా కరువు కాటకాలు, వలసలకు నిలయంగా ఉండేదని, నేడు సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నంతో సాగునీరు పుష్కలంగా లభిస్తున్నదన్నారు. రైతులు సంబురంగా రెండు పంటలు పండించుకుంటున్నారని చెప్పారు. 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.
– సిద్దిపేట, నవంబర్ 29(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



సిద్దిపేటలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలింగ్ సామగ్రిని పరిశీలిస్తున్న ఎన్నికల సిబ్బంది

# పోలింగ్‌కు రెడీ

## అసెంబ్లీ ఎన్నికల సమరానికి పకడ్బందీ చర్యలు

- నాలుగు నియోజకవర్గాల్లో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్




జిల్లాలో ఓటర్ల సంఖ్య
**9,48,669**

ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు
**1,151**

5



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ సామగ్రిని భారీ భద్రత మధ్య కేంద్రాలకు తరలించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1,151 పోలింగ్ కేంద్రాలు, 9,48,664 మంది ఓటర్లు ఉన్నారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగనున్నది. ఎన్నికల నిర్వహణ కోసం 1,151 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,151 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 2,302 మంది అదనపు ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు.
– సిద్దిపేట అర్బన్, నవంబర్ 29



సిద్దిపేటలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సామగ్రి తీసుకెళ్తున్న సిబ్బంది

# దీక్షా దివస్ చారిత్రాత్మక రోజు

- నవంబర్ 29 కేసీఆర్ దీక్షా ఫలితమే తెలంగాణ సాకారం
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- సిద్దిపేట రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన మంత్రి
- మంత్రి నివాసంలో రక్తదాన శిబిరం

'దీక్షా దివస్ అనేది ఒక చారిత్రాత్మక రోజు' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. నవంబర్ 29 దీక్షా దివస్‌ను పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద బుధవారం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి నివాసంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. – సిద్దిపేట, నవంబర్ 29

2



సిద్దిపేట రంగధాంపల్లి ఆమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# పోలింగ్‌కు పటిష్ఠ బందోబస్తు

- జిల్లాలో 144 సెక్షన్ అమలు
- విధుల్లో 2,632 మంది సిబ్బంది
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాల పహారా
- 10 డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- జిల్లాలో 12 చెక్‌పోస్టులు ఏర్పాటు
- ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

2



సిద్దిపేట సీపీ శ్వేత